## అడల్ట్స్ ఓన్లీ కథ




# ప్రేయసి




**హంసలేఖ**

సరిగ్గా రాత్రి పన్నెండు గంటలు. నిద్ర పట్టక మంచం మీద అటూ, ఇటూ దొర్లుతోంది వాసంతి. బెడ్ మీద పిల్లలు ఆదమరచి నిద్రపోతున్నారు. పిల్లలకి ఆ పక్కన వుండి ఈ సమయమయిందంటే నెమ్మదిగా ఆమె కాలుమీద తన కాలు వేసి రాపిడి చేస్తూ 'దాని' కోసం నిద్రలేపే ఆవెు శ్రీవారి ప్లేస్ మాత్రం ఖాళీగా వుంది.

భారంగా ఓ నిట్టూర్పు విడిచి లేచి బాల్కనీలోకి వచ్చింది వాసంతి.

కార్తీకమాసపు వెన్నెల నిండుగా కురుస్తోంది ఆకాశం నుండి. గార్డెన్‌లో నాటిన నైట్ క్వీన్, జాస్మిన్ పూలు ఆ వెన్నెల్లో తమ అందాలను ద్విగుణీకృతం చేసుకుని హాయిగా ఊగుతూ, తారట్లాడుతున్నాయి. తమ సహజ లక్షణమయిన సుగంధ పరిమళాలను వెదజల్లుతున్నాయి.

కానీ ఆ సవాసనలేవీ వాసంతి నాసికకు ఆనడం లేదు. తను తన భర్తను హత్తుకున్నప్పుడు అతని ఒంటి నుండి వచ్చే మత్తయిన స్కిన్ స్మెల్ కంటే వెన్నెల్లో సువాసనలు వెదజల్లే నైట్‌క్వీన్ పరిమళమేమీ ఆమెకు ఆనందంగా అనిపించడం లేదు.

కొంతకాలం నుండి దాదాపుగా ప్రతి రోజూ ఒంటరిగానే వుంటున్నా ఆ రోజెందుకో ఒంటరితనం ఆమెను బాధిస్తోంది. తన ప్రమేయం లేకుండానే ఆమె దేహం దేని కోసమో తపిస్తోంది. అందులో తప్పేమీ లేదు అది సృష్టి సహజమే. ఎటొచ్చీ ఆ తపన తీరే మార్గమే కనిపించడం లేదు.

కారణం ఆమె భర్త రాత్రుళ్ళు గైర్హాజరు కావడం. లేదంటే ఆలస్యంగా వచ్చి ముసుగు తన్ని పడుకోవడం.

ఒక్కసారిగా వాసంతిని వైరాగ్యం చుట్టుముట్టింది.

వాసంతి భర్త వివేక్ కేవలం ఈ రోజే కాదు గత మూడు నెలల నుండి అతనిది ఇదే తంతు. అర్ధరాత్రి దాటాక ఇంటికి రావడం, ఇదేమిటని ప్రశ్నిస్తే మీటింగ్‌లనీ, పార్టీలని చెప్పడం పరిపాటయింది.

మొదట నిజమే అనుకుంది వాసంతి కూడా. కాని, రాను రాను అర్ధరాత్రి మీటింగ్‌లు ఎక్కువ కావడంతో అప్పుడు అనుమానం మొదలయింది ఆమె మనసులో. అయితే భర్తని డైరెక్ట్‌గా అడగలేక పోయింది. ఒకవేళ తన అనుమానం నిజం కాకుంటే అప్పుడు భర్త మనసులో తన స్థానం ఎంతగా పడిపోతుందో ఆమెకు తెలుసు. అందుకే డైరెక్ట్‌గా అడిగే ధైర్యం చేయలేదు. కాని, భర్త పట్ల తన మనసులో నాటుకుపోయిన అనుమానాన్ని మాత్రం తన మనసులో నుండి తీసివేయలేకపోయింది.

అందుకే అప్పటి నుండి భర్తని నిశితంగా గమనించడం మొదలుపెట్టింది. ఆ ప్రయత్నంలోనే ఆమెకు కొన్ని సాక్ష్యాలు లభ్యమయ్యాయి.

వివేక్ షర్ట్‌పైన లిప్‌స్టిక్ మరకలు, అతని దుస్తులలో చిక్కుకున్న వాడిన మల్లెలు ఆమె దృష్టిలో పడ్డాయి. అంతేకాదు ఆ సమయమప్పుడు భర్త తన ఒంటికి ఇష్టంగా స్ప్రే చేసిన పర్‌ఫ్యూమ్ స్మెల్ కూడా తన భర్త నుండి రావడం గమనించింది.

భర్త గురించి ఆలోచిస్తుంటే ఆమె మనసంతా దిగులు ఆక్రమించింది. ఎలా తన భర్తను తిరిగి దారిలోకి తెచ్చుకోవడం.

తను ఎంత వాదించినా, తన వెనకాల వెనకాలే తిరుగుతూ, పిల్లలు చూడకుండా వారి కన్ను కప్పి

సుడిగాలిలా తనను చుట్టేసి ముద్దులతో మురిపించే తన భర్త సరసత చూసి తనెంతో గర్వపడేది. మురిసిపోయేది.

మరి ఇప్పుడేమిటి పరిస్థితి ఇలా తారుమారయింది. తను కావాలని ఎదురుపడినా అసలు పట్టించుకోవడమే లేదు, సరికదా తప్పుకుని వెళుతున్నాడు.

ఎలాగయినా భర్తని తిరిగి తన దారిలోకి తెచ్చుకోవాలనే నిర్ణయానికి వచ్చింది ఆ రాత్రి వాసంతి.

★ ★ ★

మరునాడు పిల్లలిద్దరినీ స్కూలుకి పంపించింది వాసంతి. భర్తకు అవసరమయిన ఆఫీస్ ఫైల్స్ కూడా సర్ది, లంచ్ బాక్స్ సిద్ధంగా పెట్టింది. అవి తీసుకుని ఆఫీసుకు బయలుదేరాడు వివేక్.

''వెళుతున్నా'' ముక్తసరిగా చెప్పాడు.

ప్రతి రోజూ ఆఫీసుకు వెళ్ళే ముందు ''నా మామూలు ఏదీ'' అని అడిగి మరీ అతని చెంపలపై తన పెదవుల ముద్ర వేయించుకుని వెళ్ళేవాడు. ఏవీ ఆ మధురమైన చుంబనాలు? వాసంతి నిట్టూర్చింది.

వివేక్ వెళుతుండగా పిలిచింది వాసంతి.

''ఏమండీ'' అని.

ఏమిటన్నట్టుగా చూసాడు వివేక్ ఆమె వైపు.

''ఈరోజు రాత్రికి తొందరగా వస్తారా''

''ఏం?''

''ఏం లేదు, ఊరికే'' ఏం చెప్పాలో తెలీక అంది.

''చూస్తాను. అయినా వచ్చి చేసేది ఏముంది. ఎప్పుడూ ఆ ఆయిల్ ఫేసే కదా చూసేది'' అంటూ వెళ్ళిపోయాడు వివేక్. ●

హతాశురాలయ్యింది భర్త మాటలకి వాసంతి.

ఏమిటీ, ఆయిల్ ఫేసా తనది. అంటే జిడ్డు మొహమనేగా అర్థం. ఎంతమాట అన్నాడు. మరి ఈ జిడ్డు మొహమే ఇంతకుముందు, ముద్దులొలికే ముగ్ధ మనోహరంగా, స్నిగ్ధ సింగారంగా అనిపించింది ఎందుకనో. ఛీ... ఈ మగాళ్ళంతా ఇంతే. వాళ్ళకి మనసుతో పనిలేదు. కేవలం ఈ శరీర సౌందర్యమే కావాలి- పళ్ళు నూరుకుంది వాసంతి.

★ ★ ★

రాత్రి పన్నెండున్నర అవుతుందనగా ఇంటికి చేరాడు వివేక్. కాలింగ్ బెల్ నొక్కాడు. మొదట తెరుచుకోలేదు. మళ్ళీ నొక్కాడు బెల్‌ని.

ఈసారి లీలగా గాజుల శబ్దం, సన్నగా కాలి మువ్వల శబ్దం వినిపించాయి. రెండు నిమిషాల అనంతరం తలుపులు తెరుచుకున్నాయి.

ఎదురుగా దర్శనమిచ్చిన తన భార్య వాసంతిని చూసి అవాక్కయ్యాడు వివేక్.

రెండు తలుపులకి రెండు చేతులు ఆనించి వయ్యారంగా నిలబడి వుంది వాసంతి.

నాభి కిందుగా సన్నని తెల్లని చీర, దానికి అతికినట్టుండే తెల్లని స్లీవ్‌లెస్ లోనెక్ బ్లౌజ్ వేసుకుంది.

ఆ బ్లౌజ్‌లో ఇమడని ఆమె అందమైన పరువాలు బయటకు తొంగి చూస్తూ ఆమె ఉచ్ఛ్వాస, నిశ్వాసాలతో దోబూచులాడుతూ, లయబద్ధంగా పైకీ, క్రిందికీ కదులుతున్నాయి. వాటి మధ్య సెలయేరు పాయలాగా పొట్ట దాకా పాకిన తెల్లని ముత్యాల గొలుసు... చెవులకి ముత్యాల హాంగింగ్స్, వదిలి వేసి వున్న పొడవైన కురులు, ఆమె ఎద మీద అంటీ అంటనట్టున్న పైట, రివ్వున వస్తున్న ఎదురుగాలికి అలలు అలలుగా, తెరలు, తెరలుగా ఎగురుతున్నాయి.

వాసంతిని అలాంటి అలంకరణలో చూసేసరికి వివేక్‌కి మతిపోయింది. అన్నింటికీ మించి తను ఇష్టంగా స్ప్రే చేసే పెర్‌ఫ్యూమ్ స్మెల్ ఆల్‌రెడీ వాసంతి ఒంటిని అంటి పెట్టుకుని వుంది. ఆ స్మెల్, వాసంతి తలలోని మల్లెల వాసన, బయటి తోటలోని నైట్‌క్వీన్ స్మెల్ ఇవన్నీ కలిసి వివేక్‌ని మత్తెక్కిస్తున్నాయి.

తలుపు తెరవగానే లోనికి రాకుండా నోరు వెళ్ళబెట్టి చూస్తున్న భర్తని చూసి కనుబొమలెగరేసింది వాసంతి. అయినా అతనిలో కదలిక లేదు.

ఇక అతను తేరుకునేట్టు లేడని వాసంతే చొరవ చేసి అతని చేయి పట్టుకుని లోపలికి తీసుకొచ్చి తలుపుగడియ పెట్టేంది. అతని చేయి అలాగే పట్టుకుని నడుచుకుంటూ ఇంట్లోని ఓ గదిలోకి తీసుకెళ్ళింది.

గదిలోకి వెళ్ళగానే ఆమె వివేక్ చేతిని వదిలేసి ముందుకు నడుస్తూ మంచం దగ్గరికి వెళ్ళి వెనుతిరిగి వివేక్ కళ్ళల్లోకి మత్తుగా చూస్తూ రెండు చేతులు చాచి అతనికి ఆహ్వానం పలికింది.

వివేక్ మెస్మరైజ్ అయినట్టుగా అయిపోయి గది వంక తేరిపార చూశాడు.

గది అంతా అగరొత్తుల పరిమళంతో నిండి వుంది. ఆ గదిలోని మంచంపై తెల్లటి దుప్పటి, దానిపై మల్లెలు పరచి వున్నాయి. గది తలుపులు మూసి వుండటం వల్ల అంతసేపు ఆ గదంతా అగరొత్తుల పొగల పరిమళంతో నిండిపోయింది.

ఆ అగరు పొగల మధ్యలో అప్సరసలా వెలిగిపోతూ చేతులు చాచి ఆహ్వానిస్తూ తన హస్కీ నవ్వుతో కవ్విస్తూ తన భార్య... వాసంతి.

'హో గాడ్, ఇది నా ఇల్లేనా.. లేక దేవేంద్రుడు ఏలే స్వర్గమా. ఆమె నా భార్యేనా లేక రంభో, ఊర్వశో, మేనకో కాదుకదా.. లేక ఈ ముగ్గురి పోలికలతో ఉద్భవించిన ఏ తిలోత్తమో కాదుకదా' ఇంకా ఆశ్చర్యం వీడలేదు వివేక్‌ని.

## కొత్తదనం

అపర్ణాసేన్ కొత్తచిత్రంలో టాబూ ధరించే పాత్ర గురించే చర్చ జరుగుతోంది. ఇంగ్లీష్ నిర్మించే ఈ చిత్రంలో కొంకణాసేన్, టాబూ అక్కాచెల్లెళ్ళ పాత్రలు ధరిస్తున్నారు. ఇప్పుడు స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందాలతార కొంకణాసేన్‌కి జంటగా రాహుల్ బోస్ నటిస్తున్నాడు. బెంగాల్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోందీ చిత్రం.



''ఇంకా ఏమిటి ఆలస్యం..'' కవ్వింపుగా అంది వాసంతి. ఆ మాటలతో ఒక్కసారిగా ఈ లోకానికొచ్చాడు వివేక్.

'సందేహం లేదు. ఇది నా ఇల్లే. ఎదురుగా వుంది తన భార్య వాసంతే' కన్‌ఫమ్ అయ్యాడో లేదో ఇక ఆలస్యం చేయలేదు వివేక్.

అమాంతం వెళ్ళి భార్యను కౌగిట్లోకి తీసుకుని ముద్దులతో ముంచెత్తాడు. చాలా రోజులుగా భర్తకి దూరంగా ఉండటం వల్ల కాబోలు వాసంతికీ ఆత్రంగానే వుంది. భర్తని ఆరాటంగా హత్తుకుని తీగలా అతన్ని అల్లుకుపోయింది. ఆవేశం, ఉద్వేగం కలగలిపిన మోహావేశంతో భర్తను గట్టిగా హత్తుకుంది వాసంతి. కాసేపు తరువాత ఇద్దరూ అలసిసొలసి సొమ్మసిల్లిపోయారు. వాసంతి యెద మీద తన తలను ఆనించి అలసట తీర్చుకుంటూ, ఆమె నాభి చుట్టూ తన చూపుడు వేలితో సుతారంగా రాస్తూ లాలనగా అడిగాడు వివేక్.

''ఇన్నాళ్ళు ఇంత అందం ఎక్కడ దాచావురా'' అని. ఆ మాట వినగానే భర్త చేతిని విసిరికొట్టి చివాల్న లేచి కూర్చుంది వాసంతి. ఊహించని ఈ పరిణామానికి బిత్తరపోయాడు వివేక్.

''అదేంటి వసూ, ఇంతసేపు బాగానే వున్నావుగా. ఇంతలోనే ఏమయింది'' అడిగాడు విస్మయంగా.

''ఏం జరిగిందా? ప్రొద్దునే కదా ఆయిల్ ఫేస్ అని తిట్టిపోయారు. రాత్రి అయ్యేసరికి ఎలా అందంగా కనిపించాను. అయినా బయట ఇన్నేసి అందాలు లభిస్తుంటే ఈ పాత చింతకాయ పచ్చడి కావాలా ఏంటి తమరికి'' ఏడుపు గొంతుతోనే దెప్పి పొడిచింది వాసంతి.

అది విని హాయిగా నవ్వాడు వివేక్. ఆ తరువాత పగలబడి నవ్వాడు. ''నేను ఇంత బాధపడుతుంటే మీకు నవ్వులాటగా వుందా'' మరింత రోషంగా ముక్కు పుటాలు ఎగరేస్తూ అంది.

''నవ్వక మరేం చేయమంటావు. నీ అమాయకత్వానికి'' అన్నాడు టీజింగ్‌గా నవ్వుతూనే.

''అంటే..'' మొహం వేలాడేసుకుని అంది.

''చూడు పిచ్చి మొద్దూ..ఇన్నాళ్ళు నేను బయట ఎవరితోనో ఉన్నాననేగా నీ అనుమానం...అలాంటిదేమీ లేదురా'' కూల్‌గా అన్నాడు వివేక్.

''లేదా..మరి అలాంటిదేమీ లేకుండా మీ వెంట వచ్చిన వాడిన మల్లెలూ, లిప్‌స్టిక్ మరకలూ ఏమిటీ''

''అవన్నీ నేను క్రియేట్ చేసినవే. నీ కంటపడేలా నేను కావాలనే చేశాను.''

''ఎందుకలా చేశారు'' ఆశ్చర్యంగా అడిగింది వాసంతి.

''నీలో మార్పు తీసుకు రావడానికి'' చెప్పాడు వివేక్. ఆ సమాధానంతో మరింత ఆశ్చర్యపోయింది వాసంతి.

''నాలో మార్పు తీసుకురావడమేమిటి. నాకేమయిందనీ''

''నీకేమయిందో చెపుతాను. ఇదిగో నీవు ఇప్పుడు ఎలా వున్నావు. ఉదయం నేను ఆఫీసుకి వెళ్ళినప్పుడు ఎలా వున్నావు. ఆ తేడా నీవు గుర్తించే వుంటావు. ఆ విషయమే నీకు పదే పదే చెప్పాను. కానీ నీవు ఏమన్నావు. ఇద్దరు పిల్లల తల్లిని. ఇంకా నాకు అలంకరణలేమిటీ అని నా మాటను తీసి పడేశావు. ఆఫీసు నుండి అలిసిపోయి ఇంటికి వచ్చిన నాకు నీవు మంచులో కడిగిన ముత్యంలా ఫ్రెష్‌గా కనిపిస్తేనే నా అలసట క్షణాల్లో మాయమవుతుంది. కానీ, నువ్వు నాలా మొహం వేలాడేసుకుని కనిపిస్తే ఆ అలసట ఎలా తీరేది. ఎలా నేను ఆనందంగా వుండి నిన్ను ఆనంద పెట్టేది'' ఓ క్షణం ఆగాడు వివేక్.

''వసూ, శృంగారమనేది కేవలం భౌతికమయినదే అని నీవు అనుకుంటే అది చాలా పొరపాటు. నీలాగే చాలామంది అలాగే భావిస్తారు. కానీ అది నిజం కాదు. భార్యా భర్తల మధ్య శృంగార రసాస్వాదన పండాలంటే దానిపై మనసు ప్రభావం చాలా ఉంటుంది. ఇద్దరు పిల్లల్ని కనగానే ఇక జీవితమంతా అయిపోయినట్టు భావించి నీవు యాంత్రికంగా నీ శరీరాన్ని నాకు అప్పగిస్తే నేను ఆనందిస్తానని ఎలా అనుకున్నావు. అందుకే కావాలనే కొంత కాలం నీకు దూరంగా వున్నాను. నేను ఎప్పుడూ నీ వెనకాలే తిరుగుతుంటే అదిగో పిల్లలూ, ఇదిగో పిల్లలు వస్తున్నారు అని తోసేసేదానివి. నీ మనసులో పిల్లలు కలిగారు కాబట్టి అందం తగ్గిపోయిందనీ, వయసు పైబడిందనే భావం ఏర్పడింది. ఇక అలంకరణలు ఎందుకూ అనుకున్నావు. శృంగారం పట్ల ఆసక్తి తగ్గించుకున్నావు. కాని, పిల్లలు భార్యాభర్తల మధ్య ప్రేమను, అనురాగాన్ని, శృంగార బంధాన్ని బలపరుస్తారు. అంతేకాని భార్యాభర్తల మధ్య బంధాన్ని బలహీన పరచడానికి కాదు పిల్లలు కలిగేది''

వివేక్ భార్యవైపు లాలనగా చూస్తూ చిన్నగా తల మీద మొట్టాడు. ''చూడు మొద్దూ! ఆడదాని అందం పిల్లలు కలిగాకే పరిపూర్ణమవుతుంది. ఆ విషయం నీకు తెలీకపోవచ్చు. కాని పెళ్ళయిన దగ్గర నుండి నిన్ను గమనిస్తున్న నాకు తెలుసు ఆ విషయం. అది నీకు తెలియ చెప్పాలనే ఈ నాటకం ఆడాను. కాని నువ్వు ఎన్ని గమనించినా నన్ను పల్లెత్తు మాట కూడా అనలేదు. మనసులోనే బాధ పడ్డావు. నీ బాధ చూసి నేనెంత నరకయాతన పడ్డానో నాకే తెలుసు. నిన్ను కోపంతో ఒకమాట అంటేనన్నా నీకు పౌరుషం వచ్చి నన్ను నిలదీస్తావనుకున్నాను. అందుకే ఉదయం అంత హార్ష్‌గా మాట్లాడాను. నేను ఎక్కడ దూరమయిపోతానో అనుకుని నీవు నన్ను ఆకట్టుకోవాలని ఇదంతా చేసావు. నాకు స్వర్గం చూపించావు. నిజానికి నా ప్లాన్ సక్సెస్ అవుతుందని నేను అనుకోలేదు. ఈ ఒక్కరోజు చూసి నిజం నీకు చెప్పేయాలనుకున్నాను. కానీ, ఈ రోజు నీవు ఇచ్చిన ఈ బహుమతి నేను ఊహించనిది సుమా'' అని చెప్పి ఆగాడు వివేక్. ''ఏమండీ..మీరు చెపుతున్నదంతా నిజమేనా..మీకు ఏ అమ్మాయితో కూడా సంబధం లేదా?'' వాసంతి మాటలు పూర్తికాకముందే ఆమె నోటికి తను చేతిని అడ్డుపెట్టాడు వివేక్.

''లేదురా వసూ. నువ్వంటే నాకు ఎనలేని ప్రేమరా. ఆ ప్రేమను బయట ఎన్ని అందాలను చూసినా ఎంతమంది అమ్మాయిలు కవ్వించినా చెరపలేవు. మన పిల్లల మీద ప్రమాణం చేసి చెపుతున్నానురా. నేను నిన్ను తప్ప పరస్త్రీని అలా కనీసం ఊహించుకోనయినా లేను. అంతగా నిన్ను ప్రేమిస్తున్నాను. పుట్టుకతోనే ముడిపడిన రక్తసంబంధ బాంధవ్యాలను అన్నింటినీ వదులుకుని, కేవలం మూడు మూరల పసుపుతాడుతో మూడు ముళ్ళు వేసినందుకు మగాడితో వచ్చేస్తుంది ఆడది. ఆ మగాడి జీవితానికి అర్థాన్ని, పరమార్థాన్ని కల్పిస్తుంది. మరణంతో పోరాడి పిల్లల్ని కని మగాడి జీవితాన్ని పరిపూర్ణం చేస్తుంది. అతడి వంశాన్ని నిలబెడుతుంది. ఇన్ని చేస్తున్న భార్యను మించిన ప్రేమదేవత ఏ భర్తకయినా ఎవరు ఉంటారు. ఉండకూడదనే నా అభిప్రాయం. పెళ్ళి అయిన దగ్గరి నుండి ఇప్పటివరకూ నీ మీద నా ప్రేమ పెరుగుతూ వచ్చిందే కానీ ఏమాత్రం తరగలేదు. నా 'ప్రేయసి'వి నువ్వే. ఇది నిజం'' అన్నాడు భార్య చేతిని తన చేతిలోకి తీసుకుని.

వాసంతి కళ్ళల్లో సన్నటి నీటి తెర.

''ఏమండీ మీ మనసును అర్థం చేసుకోలేకపోయాను. మీ గురించి తెలిసీ మిమ్మల్ని అనుమానించాను. ఐ యామ్ వెరీ సారీ. భర్త గుండెలపై వాలిపోయి అతన్ని హత్తుకుపోయి అంది వాసంతి.

''ఇట్స్ ఓ.కె. రిలాక్స్. ఇప్పటికయినా అర్థం చేసుకున్నావు. నీలో నేను కోరుతున్న మార్పు వచ్చింది. అది చాలు నాకు'' అన్నాడు వివేక్ ఆమె నుదుటిమీద అనురాగంగా ముద్దు పెడుతూ.

''ఇక నుండి ప్రతి రోజూ మన గది ఇదే. పిల్లలు పడుకోగానే మన శృంగార సామ్రాజ్యం ఏలడానికి మీకు నచ్చినట్టు తయారయి వస్తాను. సరేనా'' భర్త కళ్ళల్లోకి చూస్తూ సిగ్గుపడుతూ అంది వాసంతి.

''అమ్మదొంగా..చాలానే నేర్చుకున్నావే'' భార్య చుబుకాన్ని పట్టుకుని పైకి లేపుతూ అన్నాడు వివేక్.

సిగ్గు ముంచుకు రావడంతో భర్త కళ్ళల్లోకి సూటిగా చూడలేక అతని గుండెల్లో గువ్వలా ఒదిగిపోయింది వాసంతి.

☆